# కర్ణాటక రాష్ట్రం చిక్కబళ్లాపూర్ రోడ్డు ప్రమాదం అత్యంత బాధాకరం

**- మృతుల కుటుంబాలకు రూ.20 లక్షలు ఎక్స్‌గ్రేషియో ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి- బాధిత కుటుంబాలను పరామర్శించిన తేదేపా నేతలు నిమ్మల కిష్టప్ప, సవిత**

పెనుకొండ, అక్టోబర్ 26 ప్రభాతవార్త



మాట్లాడుతున్న నిమ్మల కృష్ణప్ప సవిత



మృతదేహాలను పరిశీలిస్తున్న సవిత

కర్ణాటక రాష్ట్రం చిక్క బళ్లాపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో పెనుకొండ నియోజక వర్గం గోరంట్ల మండలానికి చెందిన 13 మంది మృత్యువాత పడడం, అత్యంత బాధాకరమని మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితలు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం రోడ్డు ప్రమాద ఘటనలో 13 మంది మృతువాత పడిన విషయం తెలుసుకున్న నిమ్మల కిష్టప్ప సవవితలు చిక్కబళ్లాపూ ర్ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని మృత దేహాలను పరిశీలించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు విలేక రులతో మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వ అసమర్థత వల్లే కూలీలు ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చిందని విమర్శించారు. దసరా పండుగ సందర్భంగా సొంత గ్రామాలకు వచ్చి పండగను సంతోషంగా జరుపుకొని తిరిగి జీవనోపాధి కోసం వలస వెళ్తుండగా ఈ దుర్ఘటన చోటు చేసుకోవడం బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు రూ.20 లక్షలు ఎక్స్‌గ్రేషియాతోపాటు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## అధికారిక వాల్మీకి జయంతిని బహిష్కరిస్తున్నాం

**- వాల్మీకి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రమేష్**

అగళి, అక్టోబర్ 26 ప్రభాతవార్త

ఈ నెల 28వ తేదిన ప్రభుత్వం అధికారికంగా వాల్మీకి జయంతిని నిర్వహించడానికి నిర్ణయించిందని, అధికారికంగా జరిపే వాల్మీకి జయంతిని వాల్మీకి కులసంఘం జిల్లా అధ్యక్షులు రమేష్ బహిష్కరిస్తున్నట్లు తెలిపారు. కారణం దశాబ్దాలుగా వాల్మీకిలు కష్టాలను, ఇబ్బందులను ఎదుర్కొంటు న్నారని, ఎస్టీ జాబితాలో ఉన్న తన కులాన్ని అప్పుడు బిసి జాబితాలోకి చేర్చారని, గిరిజనులైన తాము వేటాడుతూ.. జీవనం సాగిస్తున్నామని, వేటే తమ వృత్తి అని తమను ఎస్టీ జాబితాల్లోకి చేర్పిస్తామని హామీ ఇచ్చారు కానీ ఆ హామీ ఇంత వరకు నెరవేరలేదని, అందుకే అధికారికంగా నిర్వహించే జయంతిలో మేము పాల్గొనమని ప్రత్యేకంగా వాల్మీకి కులస్తులు జయంతిని జరుపుకుంటామని రమేష్ తెలిఆపరు. కర్ణాటక రాష్ట్రంలో, ఇతర ప్రాంతాల్లో బోయ వాల్మీకులు ఎస్టీ జాబితాలో ఉన్నారని, ఇక ్కడ కూడా ఎస్టీ జాబితాలో ఉంటే పీఠభూమి ప్రాంతాల్లో ఉన్నారని, ఎస్టీ జాబితా నుంచి తొలగించి బిసి జాబితాలోకి చేర్చి తమ జాతికి అన్యాయం చేశారని, ఎస్టీ జాబితాలోకి తిరిగి తమను చేర్చ వరకు అధికార వాల్మీకి జయంతిలో పాల్గొనమని తెలిపారు.

## ఘనంగా అగ్నిగుండ మహోత్సవం

అగళి, అక్టోబర్ 26 ప్రభాతవార్త

మండల పరిధిలోని మధూడి గ్రామంలో వెలిసిన పురాతన వీరభద్ర స్వామి అగ్నిగుండ మహోత్సవం గురువారం సాయంత్రం ఘనంగా జరిగింది. అగ్నిగుండ నిప్పుల్లో భక్తి శ్రద్ధలతో ఉపవాసాలు ఉండి భక్తులు అగ్నిగుండప్రవేశం చేస్తారు. ఆ నిప్పుల్లో తిరిగినా కూడా భక్తుల కాళ్లకు ఏ విధమైన నొప్పులు తగలవు. దానికి కారణం వీరభద్ర స్వామి మహిమ అని భక్తుల విశ్వాసం. ఈ అగ్నిగుండలంలో పాల్గొంటే శుభాలు కలుగుతాయని, ఐశ్వర్యం సిద్దిస్తుందని, దీర్ఘకాలిక రోగాలు నయం అవుతాయని, ఎలాంటి కష్టాలనైనా వీరభద్ర స్వామి తమ దరికి చేర్చరని భక్తుల విశ్వాసం. ముందుగా తెల్లవారు జాము నుంచే ఉపవాసంతో స్వాములు, వీరభద్ర స్వామికి అభిషేకాలు, పూజలను ఉపవాసముండి చేయడంతోపాటు ఆ నిప్పులను పూజారి చేతిలోకి తీసుకుని బట్టలకు వేసినా కూడా అది కాలదు. పూజ అనంతరం స్వామి వీరభద్ర స్వామిపై పాటలు పాడుకుంటూ ముందుగా స్వామి అగ్నిగుండప్రవేశం చేస్తారు. అనంతరం భక్తులు అగ్నిగుండంలో ప్రవేశిస్తారు. అంతా పూర్తి అయిన తర్వాత ధూపాన్ని అగ్ని గుండంలో వేసి మొక్కులు తీర్చుకుంటారు. ఈ కార్యక్రమం అంతా ఉపవాసం ఉండి చేయడం ఆనవాయితీ. శుక్రవారం రోజు స్వామికి ఘనంగా రథోత్సవం నిర్వహిస్తారు.

## సచివాలయాల కన్వీనర్‌గా మహేంద్ర

అగళి, అక్టోబర్ 26 ప్రభాతవార్త



అబ్జుర్వర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన అగళికి చెందిన ఏసి మహేంద్రను సచివాలయాల కన్వీనర్‌గా నయమించడంపై వైఎస్ఆర్‌సిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే తిప్పేస్వామి అబ్జర్వర్ సహాకారంతో ఈ పోస ఉట తనకి దక్కిందని, పోకుల అశోక్‌తోపాటు ఎమ్మెల్యే తిప్పేస్వామిని జెసిఎస్ కన్వీనర్‌గా ఎంపిక చేయడం పట్ల హర్షం వ్యక్తం చేయడంతోపాటు వారిని సన్మానించారు. తనపై నమ్మకం ఉంచి జెసిఎస్ కన్వీనర్‌గా ఎంపిక చేశారని, ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా వైఎస్ఆర్‌సిపి అభివృద్ధికి తనవంతు కృషి చేస్తామని మహేంద్ర తెలిపారు. వీరివెంట సర్పంచు రంగయ్య, నాయకులు చంద్రప్ప, నాగరాజు తదితరులు ఉన్నారు.

## ఉన్న రెండు ఆధార్ సెంటర్లు పని చేయని వైనం

అగళి, అక్టోబర్ 26 ప్రభాతవార్త

మండల కేంద్రమైన అగళితోపాటు నర్సాంబూది సచివాలయంలో ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రభాతవార్తలో ఆధార్ కేంద్రాలను ప్రారంభించండి అని వరుస కథనాలు ప్రచురించడంతో స్పందించిన కలెక్టర్.. అగళి, నర్సాంబూది సచివాలయాల్లో ఆధార్‌కేంద్రాలను ఏర్పాటు చేశారు కానీ, సచివాలయాల్లో ఇద్దరు ఉద్యోగులు డిజిటల్ అసిస్టెంట్లు సెలవుపై వెళ్లడంతో అక్కడ పనిచేసేవారు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కొత్తగా ఆధార్‌కార్డులు తీయించుకునేవారు ఇప్పటికే ఆధార్‌కార్డులు ఉన్నవాటిలో పేర్లు తప్పుగా దొర్లి ఉండటం, ఏజ్ వ్యత్యాసంగా ఉండటం, డోర్ నెంబర్లు సక్రమంగా లేకపోవడం ఇలాంటివి పరిష్కరించుకోవాలంటే ఆధార్ కేంద్రాలు లేక పోవడంతో వారు ఇబ్బందులు పడుతున్నారు. 60 ఏళ్లు ఉన్న వారికి 40 ఏళ్లు నమోదు కావడం, 40 ఏళ్లు ఉన్న వారికి 90 ఏళ్లుగా నమోదు కావడం లాంటి సమస్యల వల్ల అర్హత ఉన్నవారు కూడా ప్రభుత్వం అందించే సంక్షేమాన్ని పొందలేక పోతున్నారు. కావున సంబంధిత అధికారులు చొరవ తీసుకుని సత్వరమే ఆధార్‌కేంద్రాల్లో ఖాళీగా ఉన్న డిజిటల్ వెల్ఫేర్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయడంతోపాటు సెలవుపై వెళ్లిన వారి స్థలంలో కొత్తవారిని నియమించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## 28న ఉరవకొండలో వాల్మీకి విగ్రహా ఊరేగింపు

**ఉరవకొండ, అక్టోబర్ 26 ప్రభాతవార్త :** వాల్మీకి మహర్షి జయంతిను పురస్కరించుకొని ఈనెల 28వ తేదీన శనివారం ఉరవకొండ పట్టణంలో వాల్మీకి విగ్రహా ఊరేగింపు కొనసాగుతుందని బోయ వాల్మీకులందరూ తరలిరావాలని నియోజకవర్గ వాల్మీకి సంఘం గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చింది. ఉదయం 9 గంటలకు చెరువు కట్ట సుంకలమ్మ ఆలయం వద్ద నుండి వాల్మీకి కళ్యాణ మండపం వరకు ఊరేగింపు కొనసాగుతుందని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# వైఎస్ఆర్‌సిపి చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్రకాదు అది బిసిల దగా యాత్ర

**- మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి**

మడకశిర టౌన్, అక్టోబర్ 26 ప్రభాతవార్త



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

వైసీపీ ప్రభుత్వం నాలుగున్నర సంవత్సరాలలో ఎస్సీ, ఎస్టీ మైనార్టీ బిసిలకు చేసింది శూన్యం, నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి తెలిపారు. గురువారం తెలుగుదేశ ంపార్టీ కార్యాలయంలో బాలాజీ నగర్‌లో విలేకరుల సమావేశంలో పాల్గొన్న మడకశిర నియోజకవర్గ ఇన్‌చార్జ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ.. ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం చేపట్టిన ఉత్తరాంధ్రలో ఇచ్చాపురం, కోస్తాలో తెనాలి, రాయలసీమలోని ఉమ్మడి జిల్లా శింగనమలలో ప్రారంభమైన సామాజిక సాధికార బస్సు యాత్ర ఏ ముఖం పెట్టుకొని బస్సు యాత్ర చేస్తున్నారని డిమాండ్ చేశారు. ప్రస్తుత వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో బిసి కులాలకు చేసింది శూన్యం. గత ప్రభుత్వం హయాంలో నారా చంద్రబాబునాయుడు బిసి కులాలకు అనేక సంక్షేమ పథకాలు, పనిముట్లు, అందించి ఆదుకున్న ఏకైక వ్యక్తి అన్నారు. గత ప్రభుత్వం అన్ని కులాలకు బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కులాలకు వివిధ కార్పోరేషన్ల ద్వారా రుణాలు మంజూరు చేసి ఆదుకున్న వ్యక్తి చంద్రబాబునాయుడు అని కొనియాడారు. ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం బిసిలకు అన్యాయం చేసిందని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటి దాకా బిసి కులాలను అణచివేసిన ప్రభుత్వం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డా.శ్రీనివాసమూర్తి, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు భక్తర్, జిల్లా నాయీబ్రాహ్మణ సంఘ అధ్యక్షులు రామాంజినేయులు, మండల కన్వీనర్ లక్ష్మినారాయ, రొళ్ల మండల కన్వీనర్ దాసిరెడ్డి, నియోజకవర్గ బిసి సెల్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, నియోజకవర్గ డాక్టర్ సెల్ అధ్యక్షులు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక భరోసా కోసమే అర్బన్ మార్కెట్

**- కమిషనర్ వంశీ కృష్ణ భార్గవ్**

పెనుకొండ, అక్టోబర్ 26 ప్రభాతవార్త



స్టాల్‌ను ప్రారంభిస్తున్న కమిషనర్

మహిళల ఆర్థిక భరోసా కల్పించేందుకే అర్బన్ మార్కెటింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని పెనుకొండ నగర పంచాయితీ కమిషనర్ వంశీ కృష్ణ భార్గవ్ అన్నారు. గురువారం పెనుకొండ నగర పంచాయితీ, మెప్మా, శ్రీ సత్యసాయి జిల్లా సంయుక్త ఆధ్వర్యంలో పెనుకొండ అంబేద్కర్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన అర్బన్ మార్కెట్ కార్యక్రమాన్ని కమిషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. మహిళా సంఘాల సభ్యుల ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించడం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ముందు చూపుతో ఈ వినూత్న ఆలోచనకు నాంది పలికారన్నారు. మహిళలు చేసే చిన్న చిన్న వ్యాపారాలకు మార్కెటింగ్ సౌకర్యం ఉండాలని వినియోగదారుల చెంతకు చేర్చాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమంప్రభుత్వం చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళలను మరింత ప్రోత్సహించేందుకు ఈ వినూత్న కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. కేవలం మున్సిపాలిటీలకు, పెద్ద పట్టణాల్లో మాత్రమే ఉంటే ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ చొరవ తీసుకుని కొత్త మున్సిపాలిటీ అయిన పెనుకొండకు ఈ కార్యక్రమం తీసుకొచ్చారన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మీ చేతి వృత్తుల ఉత్పత్తులకు ఈ అర్బన్ మార్కెట్‌లో స్టాల్ ఏర్పాటు చేసుకుని ఆర్థికంగా అభివృద్దిలోకి రావాలని ఆయన కోరారు. పట్టణ ప్రజలు ఈ స్టాల్స్‌ను సందర్శించి అవసరమైన వస్తువులు చౌకధరలకే కొనుగోలు చేయవచ్చని సూచించారు. ఈ స్టాల్స్ ప్రతి నెల నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిటి మిషన్ మేనేజర్ ఆర్.వాసుదేవరెడ్డి, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ రవి, మెప్మా కమ్యునిటీ ఆర్గనైజర్ నబి రసూల్, మెప్మా రిసోర్స్ పర్సన్స్, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళదాం..!

**-వైఎస్సార్‌సీపీ ముఖ్య నేతలతో సమావేశంలో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

**ఉరవకొండ, అక్టోబర్ 26 ప్రభాతవార్త** నవంబర్ 1వ తేదీ నుంచి డిసెంబర్ 10వ తేదీ వరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'వై ఏపీ నీడ్స్ జగన్' (ఏపీకు మళ్లీ జగనే ఎందుకు సీయం కావాలి) కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళదామని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో గురువారం ఆయన వజ్రకరూరు, విడపనకల్లు మండలాల వైఎస్సార్‌సీపీ ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించి వారికి దిశా నిర్దేశం చేశారు. ఏపీకు మళ్లీ జగనే ఎందుకు సీయం కావాలి అనే కార్యక్రమం ద్వారా ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలో జరిగిన మేలును ప్రజలకు వివరించాలన్నారు. కుల, మత, రాజకీయ, వర్గ, విభేదాలకు తావులేకుండా కేవలం అర్హతే ప్రామాణికంగా జరుగుతున్న ప్రయోజనాన్ని తెలియజేయాలన్నారు. దళిత, గిరిజన, బడుగు, బలహీనవర్గాలకు ముఖ్యమంత్రి ఎలా అండగా నిలుస్తున్నారో పేద విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించడానికి ఎలాంటి ప్రోత్సాహం అందిస్తున్నారో వివరించాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నాడు-నేడు, వసతి దీవెన, అమ్మఒడి, ఆసరా, చేయూత, రైతు భరోసా, సామాజిక భద్రత పింఛన్ల గూర్చి వివరించాలన్నారు. వివిధ స్థాయిలోవున్న ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గృహసారధులు, కన్వీనర్లు గడప గడపకు వెళ్లాలన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నాయని ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేసి ఉరవకొండలో వైఎస్సార్‌సీపీ జండా ఎగురవేసి జగన్‌ను మళ్లీ సీయంను చేసుకోవడమే మన ముందున్న లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ వజ్రకరూరు, ఉరవకొండ మండలాల అధ్యక్షులు సోమశేఖర్‌రెడ్డి, బసన్న, విడపనకల్లు జెడ్పీటీసీ హనుమంతు, మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ బోయ సుశీలమ్మ, మండల నాయకులు గడేకల్లు భీమరెడ్డి, కమలపాడు వెంకటరెడ్డి, వజ్రకరూరు జేసీఎస్ కన్వీనర్ ఉస్మాన్, చాబాల నారాయణప్ప, సామానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పాలస్తీనా ముస్లింలపై దాడులకు నిరసన

గుత్తి, అక్టోబర్ 26 ప్రభాతవార్త

ఇజ్రాయిల్ ముస్లింల హక్కులను కాలరాస్తూ పాలస్తీనాపై దాడులు చేయడాన్ని ముస్లిం మైనార్టీ నాయకులు తీవ్రంగా నిరసించారు. స్థానిక షాధీఖానాలో గురువారం ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాటా ్లడుతూ పాలస్తీ ్నాలో మారణహోమం జరుగుతోందని వేల సంఖ్యలో అమాయక ముస్లింలు మరణిస్తున్నారని ఆరోపించారు. ఈక్షణం ఇజ్రాయిల్ దాడులను నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార ్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు రఫిక్, జిలాన్, వలి, షఫి, అబ్దుల్‌హై, తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌ఎల్‌సీ నుండి ఎస్ఎస్ ట్యాంకులకు యుద్ధప్రాతిపదికన నీటి పంపింగ్..!

**-ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ చొరవతో 500 హెచ్‌పీ సామర్థ్యంతో పంపింగ్ -నవంబర్ 10లోగా సమ్మర్ స్టోరేజీ ట్యాంకులు నింపుకోవడానికి చర్యలు**

ఉరవకొండ, అక్టోబర్ 26 ప్రభాతవార్త



హెచ్‌ఎల్‌సీ కాలువ నుండి పైపులు వేసి పంపింగ్ నిర్వహిస్తున్న దృశ్యం



నింబగల్లువద్ద నీటి పంపింగ్ కోసం ఏర్పాటు చేసిన ట్రాక్టర్లు

మండల పరిధిలోని నింబగల్లు గ్రామ వద్దగల సీపీడబ్ల్యు స్కీమ్‌కు చెందిన సమ్మర్ స్టోరేజీ ట్యాంకులను నీటితో నింపుకోవడానికి ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టారు. ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ ఈనెల 20వ తేదీన ఆకస్మికంగా నింబగల్లు సమ్మర్ స్టోరేజీ ట్యాంకులను, పంపింగ్ ప్రక్రియను తనిఖీ చేయగా అక్కడి ట్యాంకుల్లో సగానికి కూడా నీరు లేకపోవడంతో ఆయన ఆశ్చర్యం వ్యక్తంచేసి నవంబర్ 10 నుంచి హెచ్‌ఎల్‌సీ కాలువకు నీటిని నిలిపివేస్తున్నారని తెలిసినా ఇంత నిర్లక్ష్యమేమిటని స్థానిక ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల వైఖరిని ఎండగట్టి నీటి పంపింగ్‌కు పకడ్బందీ చర్యలు చేపట్టకపోతే కార్యాలయాన్ని ముట్టడించడమే కాకుండా అవసరమైతే కలెక్టర్‌ను కూడా కలుస్తామని ఎస్ఈ హేసాన్‌బాషాకు అల్టిమేటం జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే 21వ తేదీన ఆగమేఘాలపై ఎస్ఎస్ ట్యాంకులు పంపింగ్ ప్రక్రియను పరిశీలించిన ఎస్ఈ హేసాన్‌బాషా నీటి పంపింగ్ వేగవంతానికి అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని స్థానిక అధికారులు, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈనెల 25వ తేదీ నుంచి ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు హెచ్‌ఎల్‌సీ కాలువవద్ద 7 ట్రాక్టర్లను, 3 ఆయిల్ ఇంజన్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేయడంతోపాటు 50 హెచ్‌పీ సామర్థ్యంగల ఒక మోటారు, 40 హెచ్‌పీ సామర్థ్యంగల రెండు మోటార్లు, 30 హెచ్‌పీ సామర్థ్యంగల 3 మోటార్లు, 25 హెచ్‌పీ సామర్థ్యంగల 3 మోటార్లు, 15 హెచ్‌పీ సామర్థ్యంగల ఒక మోటారు, 12.5 హెచ్‌పీ సామర్థ్యంగల ఒక మోటారు, 10 హెచ్‌పీ సామర్థ్యంగల రెండు ఆయిల్ మోటార్లతో పంపింగ్ చేపట్టారు. ఇప్పటికే 100కేవీ ప్రత్యేక ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశామని 20 హెచ్‌పీ సామర్థ్యంగల 3 మోటార్లు శుక్రవారం నుండి ప్రారంభిస్తున్నామని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఫమీదా 'ప్రభాతవార్త'కు తెలిపారు. హెచ్‌ఎల్‌సీ కాలువకు నీటి సరఫరా నిలిచిపోయేలోపు సమ్మర్ స్టోరేజీ ట్యాంకులను పూర్తిగా నింపుకోవడానికి అవసరమైన చర్యలు చేపట్టామని తెలిపారు.

## తాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టండి..!

**-ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈతో సమావేశంలో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి**



ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ హేసాన్‌బాషాతో సమావేశమై చర్చిస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

**ఉరవకొండ, అక్టోబర్ 26 ప్రభాతవార్త** ఉరవకొండ నియోజకవర్గంలో ఎక్కడా తాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి సూచించారు. జిల్లా కేంద్రం అనంతపురంలో గురువారం ఆయన వైసీపీ నాయకులుతో కలిసి ఆర్‌డబ్ల్యూఎస్ ఏస్ఈ హేసాన్‌బాషా ఇతర సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా వచ్చే వేసవిలో నీటి సమస్య ఉత్పన్నం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నవంబర్ 10 నుంచి హెచ్‌ఎల్‌సీ కాలువకు నీటి సరఫరా నిలిచిపోనుందని నింబగల్లు, విడపనకల్లు, కొనకొండ్ల తదితర సమ్మర్ స్టోరేజీ ట్యాంకులను యుద్ధ ప్రాతిపదికన పూర్తిస్థాయిలో నింపుకోవాలన్నారు. అవసరం అయితే ఇంకా అదనపు మోటార్లు ఏర్పాటు చేసి పంపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ఉదిరిపికొండ నుంచి ఉరవకొండకు చాలా కాలంలో పెండింగ్‌లోవున్న ప్రత్యేక పైప్‌లైన్ ఏర్పాటుకు టెండర్లు పూర్తీ అయ్యాయని వెంటనే సదరు కాంట్రాక్టర్‌తో మాట్లాడి పైప్‌లైన్ ఏర్పాటు పనులు ప్రారంభించాలన్నారు. బల్లన్నగుడ్డం నుంచి విడపనకల్లు మండలం హవళిగి. పాల్తూరు తదితర 6 గ్రామాలకు తాగునీటిని తీసుకెళ్లేందుకు చేపట్టిన పైప్‌లైన్ పనులు వెంటనే ప్రారంభించాలన్నారు. ఉదిరిపికొండ-ఉరవకొండకు పైప్‌లైన్ ఏర్పాటు చేసేందుకు గతంలో రోడ్డు పక్కలో నిల్వవుంచిన పాత పైపులను నింబగల్లుకు తరలించాలని కోరారు. వాటిని అక్కడ ఎస్ఎస్ ట్యాంకుల నుంచి ఉరవకొండకు అదనపు పైప్‌లైన్ నిర్మాణానికి వినియోగించాలని సూచించారు. జల్ జీవన్ మిషన్ పనులు నియోజకవర్గంలో నత్తనడకన సాగుతున్నాయని డిసెంబర్ నాటికి పనులు పూర్తి చేసి ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటుచేసి తాగునీటిని అందించాలని వై.విశ్వేశ్వరరెడ్డి ఎస్ఈ, ఇతర అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఉరవకొండ డీఈఈ అంజుమన్ సఫ్రీన్, ఐదు మండలాల జేఈలు, వివిధ స్కీమ్‌ల కాంట్రాక్టర్లు, వైసీపీ నాయకులు సి.పి.వీరన్న, యం.బసవరాజు, గోపాలకృష్ణ, మహానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడి నివారణకు పకడ్బందీ చర్యలు

**-సిస్టం ట్యాంకు ప్రారంభోత్సవంలో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి**



పట్టణంలోని 11వ వార్డులో సిస్టం ట్యాంకును ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

**ఉరవకొండ, అక్టోబర్ 26 ప్రభాతవార్త** పట్టణంలో తాగునీటి ఎద్దడి నివారణకు పకడ్బందీ చర్యలు చేపడుతున్నామని అందులో భాగంగానే అవసరమైన చోట బోర్‌వెల్స్ వేయించి సిస్టం ట్యాంకులు ఏర్పాటు చేయిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. పట్టణంలోని 11వ వార్డు అరబిక్ పాఠశాల సమీపంలో మేజర్ గ్రామ పంచాయతీ నిధులు ఒక లక్ష రూపాయల నిధులతో నూతనంగా నిర్మించిన మినీ సిస్టం నీటి ట్యాంకును గురువారం ఆయన ముఖ్య అతిధిగా హాజరై రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ 11వ వార్డులో ఇప్పటికే 4 బోర్‌వెల్ సిస్టం ట్యాంకులను ఏర్పాటు చేయించామన్నారు. సమస్య శాశ్వత పరిష్కారానికి పైప్‌లైన్ల నిర్మాణం త్వరలోనే చేపడుతామన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యేను స్థానిక ప్రజాప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయతీ సర్పంచ్ మీనుగ లలిత, ఎంపీపీ చందా చంద్రమ్మ, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, వైస్ ఎంపీపీ యం.నరసింహులు, ఉప సర్పంచ్ జి.వన్నప్ప, వార్డు సభ్యులు గుత్తి బానుబేగం, వశికేరి మల్లికార్జున, పి.శర్మస్, పీఏసీఎస్ ఛైర్మెన్ వడ్ల షేక్షావలి, ఎంపీటీసీ జి.వన్నూరుసాబ్, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ కె.గోవిందు. సచివాలయ కన్వీనర్ అన్వర్, వైసీపీ పట్టణ అధ్యక్షుడు ఏ.సి.ఎర్రిస్వామి, మండల సమన్వయకర్త మూలగిరిపల్లి ఓబన్న, పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు యం.బసవరాజు, జేసీఎస్ కన్వీనర్ బి.ఆసీఫ్, నాయకులు తాజు, అంగదాల అంజి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యానికి ప్రాధాన్యత

గుత్తి, అక్టోబర్ 26 ప్రభాతవార్త



చైర్‌పర్సన్ వన్నూర్‌బీ మాట్లాడుతున్న దృశ్యం

రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి ఆరోగ్య పరిరక్షణకే ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని మున్సివల్‌చైర్‌వర్సన్ వన్నూర్‌బీ తెలిపారు. గురువారం 4వవార్డు సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించడమే కాకుండా అవసరమైన వారికి కార్పోరేట్‌స్థాయి వైద్యాన్ని కూడా ఉచితంగా అందచేస్తామన్నారు. 224 మందికి పరీక్షలు నిర్వహించారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ శ్రీనివాసులు, కౌన్సిలర్ వరదరాజులు, మేనేజర్ మురళీధర్, ప్రోగ్రాం అధికారి చెన్నకేశవులు, సచివాలయం కన్వీనర్ రంగస్వామి, ఆర్ఐలు షెక్షావలి, చంద్ర, సచివాలయం ఇన్‌చార్జ్ ఇమాంహుసేన్, తదితరులు పాల్గొన్నారు.

## పంట నమోదు చేసిన రైతుల జాబితా వెల్లడి

గుత్తి, అక్టోబర్ 26 ప్రభాతవార్త



ఆర్‌బికె కేంద్రాన్ని ఎడిఎ తనిఖీ చేస్తున్న దృశ్యం

ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో పంటలు సాగుచేసిన రైతుల జాబితాను గురువారం వ్యవసాయశాఖ ఎడిఎ వెంకటరాముడు విడుదల చేశారు. మండలంలోని జక్కలచెరువు, తొండపాడు గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబితాలో రైతుల వివరాలు, ఆధార్ నెంబర్లు తదితర అంశాల చేర్పులు, మార్పులకై ఈ నెల 29లోపు సరిచూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఒ ముస్తాక్‌అహమ్మద్, ఎఇఒ కృష్ణభగవాన్, రైతులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో కళాజాత

కొత్తచెరువు, అక్టోబర్ 26, ప్రభాతవార్త



కళాజాత ద్వారా ప్రజలకు అవగాహ కల్పిస్తున్న బ్యాంకు అధికారులు

మండల కేంద్రమైన కొత్తచెరువులో ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ శాఖ వారి ఆధ్వర్యంలో కళాజాత నిర్వహించారు. ముఖ్యంగా బ్యాంకు అందిస్తున్న విశిష్టసేవలు, ఆర్థిక అక్షరాస్యత, ఘర్‌ఘర్ కెసిసి అభియాన్ తదితర వాటిపై కళాజాత బృందం ఆట, పాటల రూపంలో అవగాహన కల్పించడం జరిగింది. పిఎంజెజెబివై, పిఎంఎస్‌బివై, ఎఆర్‌వై, ఎస్‌హెచ్‌జి గ్రూపులకు అందిస్తున్న వివిధ రకాల సేవలను మేనేజర్ శెబాష్టియన్ రాజ వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాధ, బ్యాంకు అధికారులు, బ్యాంకు బిజినెస్ కరస్పాండెంట్ నాగేంద్ర, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక రోడ్డు ప్రమాదంపై మంత్రి గుమ్మనూరుజయరాం దిగ్భ్రాంతి

శ్రీసత్యసాయిజిల్లా, అక్టోబర్ 26, ప్రభాతవార్త ప్రతినిధి:



గుమ్మనూరు జయరాం

కర్ణాటక రాష్ట్రంలోని చిక్‌బళ్ళాపూర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో శ్రీసత్యసాయి జిల్లాకు చెందిన 13 మంది ప్రయాణికులు మృత్యువాత పడడం పట్ల రాష్ట్ర కార్మికశాఖ, ఉపాధి కల్పన, శ్రీసత్యసాయి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గుమ్మనూరు జయరాం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేస్తూ రోడ్డు ప్రమాదంలో అర్థాంతరంగా హఠాన్మరణం చెందడం చాలా బాధాకరమని, వారి ఆత్మలకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్లు తెలియజేశారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాల అండగా నిలుస్తుందన్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్ట్ చేశారంటూ తెదేపా నాయకులు నిరసన

పుట్టపర్తిటౌన్, అక్టోబర్ 26, ప్రభాతవార్త



మోకాళ్ళపై కూర్చుకొని నిరన తెలుపుతున్న తెదేపా నాయకులు

చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్ చేశారంటూ నిరశిస్తూ టిడిపి నాయకులు మోకాళ్ళపై నిల్చుని నిరసన తెలిపారు. గురువారం పట్టణంలోని హనుమాన్ కూడలిలో టిడిపి నాయకులు బాబుతో నేను, బాబుకు తోడు నియంతపై పోరాటంలో భాగంగా మోకాళ్ళపై నిలుచొని నిరసన తెలుపుతున్నామన్నారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ మాట్లాడుతూ, చంద్రబాబును అరెస్ట్ చేసి 43 రోజులు అవుతున్నా ఆయనపై బనాయించిన కేసులను ఇంతవరకు పోలీసులు తగిన సాక్ష్యాలను కోర్టుకు నివేదించలేదన్నారు. కేవలం రాజకీయ కక్షతోనే అక్రమ అరెస్ట్ జరిగిందన్నారు. ప్రజలు ఈ విషయాలను గమనిస్తున్నారని, తగిన సమయంలో వైసిపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిపి నియజోకవర్గ అధ్యక్షులు జయప్రకాష్, మైనారిటీ నాయకులు సయ్యద్ బాషా, నాయకులు హరినాథ్ చౌదరి, మల్లికార్జున, భీమనేని కృష్ణప్ప తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటకలో ఘోర రోడ్డు ప్రమాదం

**- మృతి చెందిన ప్రతి కుటుంబానికి రూ.లక్షలు ప్రకటించిన చిక్‌బళ్లాపూర్ ఎమ్మెల్యే ప్రదీప్ ఈశ్వర్**



మృతి చెందిన కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రదీప్

**గోరంట్ల, అక్టోబర్ 26, ప్రభాతవార్త:** చిక్‌బళ్లాపూర్ మొబైల్ పోలీస్ స్టేషన్ ఎదురుగా గురువారం ఉదయం టాటా సుమో లారీను డీకొని 13 మంది మృత్యువాత పడగా మృతదేహాలను చిక్‌బళ్లాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చిక్‌బళ్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రదీప్ ఈశ్వర్ సంఘటనా స్థలానికి చేరుకోని మృతదేహాలను పరిశీలించిన అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతి చెందిన 13 కుటుంబాలకు ఒక కుటుంబానికి రూ.2 లక్షలు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైట్ బోర్డుతో టాటా సుమోలు ఎవరైనా చిక్‌బళ్లాపూర్ మీదుగా బెంగళూరుకు వెళితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

